# హా...హో...కుర్సీ...!

కథ

చల్లా సుబ్రహ్మణ్యం



"ఏవిటి విశేషాలు?" అన్నాడు గిరి.

"ఏముంటాయండీ... మీరే చెప్పాలి." అన్నాను.

ఈసారి గిరి నవ్వాడు.

**అతడేదో జోకుతున్నట్టున్నాడు... ఈవిడ అతని భుజం మీద తలాన్చి, మీనాలాగా నవ్వుతోంది.**

నేను వాడివైపు అనుమానంగా చూశాను. నేను చాక్లెట్లు తేలేదని చెప్తే, వాడిలో ఇంత ఆనందం ఉంటుందా? ఉండదుగాక ఉండదు.

అంటే ఏంటి? నేను వచ్చానన్న ఆనందం లేదు. చాక్లెట్లు వచ్చాయన్న ఆనందం అన్నమాట వాడిది!

"ఏవి డాడీ. . . చాక్లెట్లు !" చేయిచాపి అడిగాడు.

"సారీ నాన్నా- ఈ రోజు నేను చాక్లెట్లు తేలేదు." వాడి కళ్ళల్లోకి పరిశీలనగా చూస్తూ అన్నాను.

అంతే! వాడి ఎక్స్‌ప్రెషన్ క్షణంలో మారిపోయింది కోపంగా నన్ను చూసి, "ఫో- నువ్వెప్పుడూ ఇంతే" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు.

"ఒరే బాబీ- ఇలారా" పిలిచాను.

"ఏంటీ?" విసురుగా ఒచ్చి అడిగాడు.

జేబులోంచి చాక్లెట్లు తీసి ఇచ్చాను. వాడి మొహం వికసించింది.

"మా డాడీ ఎంత మంచోడో!" అని రివ్వున పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయాడు.

నా ఒంటికి కారం రాసినట్టయింది. వేలెడంత లేదు వెధవ వాడికి ఇంత హిపోక్రసీ!

సోఫాలో కూర్చున్నాను.

గాజుల చప్పుడు!

తలతిప్పి చూశాను.

ఆశ్చర్యంతో నాకళ్ళు పెద్దవయ్యాయి. మామూలుగా పనిమనిషి టీ తీసుకొస్తుంది.

"ఏంటండీ- ఇంతాలస్యమైంది. నవ్వుతూ అంది.

నిజానికి వేళ- రోజూకంటే ముందే వచ్చాను. అయినా నేను మాట్లాడలేదు. లలిత ఇలా ప్రవర్తిస్తోందంటే- తప్పకుండా ఏదో టెండర్ వేయటానికే అని అర్థమైంది నాకు.

టీ చప్పరించాను-

"షుగర్ సరిపోయిందా?" నవ్వుతూ అడిగింది.

తలూపాను.

"చెప్పు లలితా! నీ టెండరేంటో త్వరగా చెప్పెయ్! అందరిలా నువ్వూ ప్రవర్తించకు! ఉపోద్ఘాత మొద్దు పాయింట్లోకొచ్చేసెయ్!" అనాలనుకున్నాను.

"ఏంటీ, బాగా అలసిపోయినట్టున్నారు- ఆఫీస్‌లో పనెక్కువయిందా?" ఆత్మీయంగా అడిగింది.

గాడ్! వద్దు. నేను భరించలేను. ఈ హిపోక్రసీ ముసుగులో ఇంకా మాట్లాడకు! స్పీక్- స్పీక్ లలితా! ని నిమాండ్సేవిటో త్వరగా చెప్పెయ్!

టీ కప్పు ఖాళీచేసి- సిగరెట్ వెలిగించుకున్నాను.

"ఆ సిగరెట్ మానరు కదా- ఆరోగ్యం విషయం అస్సలు ఆలోచించరు! ఏం మనుషులో ఏంటో-! అసలు మీ ఆరోగ్యం విషయం తలుచుకుంటే, నాకు భయమేస్తోందండీ!"

జోక్

"డియర్ నాగరాజూ! అనివార్య కారణాల వల్ల నీమీది ప్రేమ... చౌదరి మీదకు మళ్ళింది! నా ఫోటో తిరిగి పంపించండి"

"సారీ డియర్! నీ ఫోటో గుర్తులేదు. పోస్టులో కొన్ని ఫోటోలు పంపుతున్నాను- తీసుకుని మిగతావి పంపించు!"

- ముద్దా రమణమూర్తి.

నా తల పగిలిపోయేలా ఉంది-

అసలు మనుషులు ఎందుకిలా ప్రవర్తిస్తుంటారు! సూటిగా, తిన్నగా మాట్లాడటం చేతకాదా!

పాన్‌షాప్ వాడికీ- నా పెళ్ళానికీ తేడా ఏముందసలు!

"ఏమండీ-"

తలెత్తి చూశాను.

"మా అమ్మ ఉత్తరం రాసింది. చెల్లాయి పెళ్ళి నిశ్చయమైందట! రెండు రోజుల్లో రమ్మంటోంది." అంది

అదీ విషయం!

ఈ సంగతి చెప్పడానికి-

స్వయంగా టీ తీసుకురావటం... ఆలస్యంగా వచ్చారేంటని పరామర్శలు... ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు-

భగవంతుడా! మొగుడూ పెళ్ళాల దగ్గర కూడా ఇంత హిపోక్రసీ ఉంటే- ఇంకసలు హిపోక్రసీ లేనిదెక్కడ!

"హు- అలాగే" అన్నాన్నేను.

"అవును. రేపే వెళ్ళాలనుకుంటున్నాను. బాబీగాడికి కూడా రెండురోజులు శెలవు గదా! రేపే వెళ్ళి రిజర్వేషన్ చేయించుకురారా!" అంది.

ఈ పాయింట్ మీద నేను లలితతో కావాలంటే రెండుగంటలు ఆర్గ్యుమెంట్ పెట్టుకోగలను: అసలు రెండు రోజులు ఊరికి వెళ్ళడానికి అయ్యేఖర్చు- ఇక్కడ నేను హోటల్ తిండి తినలేక పడేకష్టాలూ. . . నా అవస్థలూ- వగైరా వగైరా- ప్చ్! తలుచుకుంటేనే నాకు భరించే శక్తిలేదు.

ఎంత వాదించినా అంతిమ విజయం లలితదే! ఓడి పోతానని తెలిసీ పోరాడ్డానికి నాకు ఓపిక లేదు.

"అలాగే!" అంటూ లేచి, నా గదిలోకి వెళ్ళాను."

మరునాడు ఉదయం-

పూజ గదిలో పూజ చేస్తూ, భక్తితో దేముడి ఫోటో ముందు రెండు చేతులూజోడించి కళ్ళుమూసు-కున్నాను.

అంతే! ఫొటో "ధన్"మని కిందపడి ముక్కలైంది!

ఆశ్చర్యంతో చూశాను... దేముడికేంటో కోపం వచ్చినట్టనిపించింది. కానీ, ఎందుకో అర్థం కాలేదు.

అసలాయనకి ఏమీ లోపం చేయలేదే నేను? ప్రతిరోజూ పూజలు చేస్తూనే ఉన్నాను. అయినా ఏం జరిగిందని ఆయనలా ప్రవర్తించాడు? దీర్ఘంగా ఆలోచించాను. అప్పుడర్థమైంది నాకు.

నిన్న శనివారం!

ఆఫీస్‌కెళ్ళే హడావుడిలో కొబ్బరికాయ కొట్టడం మర్చిపోయాను.


బాధగా పగిలి ముక్కలైన ఫొటో వేపు చూశాను-

ఎప్పుడూ నవ్వుతూ నన్ను చూసే దేముడు- కోపంగ చూస్తున్నట్టు అనిపించింది.

విసురుగా కొబ్బరి కాయకోసం బయటికి నడిచాన

హిపోక్రసీ! !

కాదు కసి. . !!!




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

నాకేవిటో చిరాగ్గా అనిపించింది. గిరికి నేను రెండువందల రూపాయలు ఇవ్వాలి. తీసుకుని రెండు నెలలయింది. ఈ నెలలో ఎలాగోలా ఇచ్చేద్దామనుకున్నాను. అసలు విషయం అది! వాడలా అడగనూ లేదు. నేను చెప్పనూ లేదు. అసలు పాయింట్ మీద- పలకరింతలూ- పరామర్శల ముసుగులు!

"ఇంటికేనా?" అడిగాడు గిరి.

"కాదు- సానికొంపకి!"- అనాలనుకున్నాను.

"అవును. మీరు-?" అన్నాను.

భగవంతుడా! ఎందుకీ మొహమాటాలు? నా డబ్బులు ఎప్పుడిస్తావని వాడయినా అడగొచ్చు- అలాగే, నీ డబ్బులు ఈ నెలలో ఎట్లాగయినా ఇస్తానని నేనయినా చెప్పొచ్చు. కానీ, చెప్పలేదు. నేనెలాగైనా చెప్తానని వాడు అనుకుంటూ ఉండొచ్చు. వాడు అడిగితే చెప్తానని నేను అనుకుంటూ- ప్ప్!

"సెంటర్‌దాకా వెళ్ళొద్దామనీ- కొంచెం పనుంది." అన్నాడు గిరి.

నేను అసహనంగా కదిలాను-

"వెళ్ళొస్తాను సర్!" అన్నాడు గిరి.

"అలాగే!" అంటూ, నేనూ నడవసాగాను. అతనెళ్ళాడు.

నాకు తెలుసు- గిరి నన్ను తిట్టుకుంటాడని! అయినా ఇందులో నా తప్పేముంది- అతనడగకపోతే నేనేం చేయాలి?

అతనడగకపోయినా చెప్పడం నా బాధ్యత కదా!! ఆ- ఏం బాధ్యత? ముష్టి రెండొందలకి చెప్పి ఇవ్వాలా! అసలంత అవసరమైతే వాడే అడిగేవాడు. అయినా కూడా నేను మాట మాత్రమైనా ప్రస్తావించాల్సిందేమో!!

తల విదిలించాను-

"షిట్" అయిపోయిన దాని గురించి ఎందుకింత ఆలోచిస్తున్నాను? వదిలెయ్!

సిగరెట్ వెలిగించుకుని నడుస్తున్నాను.

సెంటర్లో- రోడ్డు పక్కన, కిళ్ళీకొట్టు ముందు- జనం "మాట్లాడుకుంటున్నట్టు" నాకనుమానం వచ్చింది. అప్పుడనిపించింది- అసలీ జనం ఎప్పుడయినా మనసు విప్పి మాట్లాడుకుంటారా? లేకపోతే ఊరికే కాలక్షేపం కోసం బాతాఖానీ వేస్తుంటారా? నాకేమిటో- రెండోదే నిజమనిపించింది.

వెంటనే ఓ కప్పు కాఫీ తాగాలనిపించింది.

హోటల్లోకి నడిచాను-

సాయంత్రం కావటం చేత హోటల్ చాలా రష్‌గా ఉంది. ఓ మూలనున్న నాలుగు కుర్చీల్లో ఓ కుర్చీ ఖాళీగా ఉంటే వెళ్ళి కూర్చున్నాను.

సిగరెట్ వెలిగించాను.

సిగరెట్ తాగుతూ వాళ్ళ మాటలు వినసాగాను-

"మీరెన్నయినా చెప్పండి మూర్తిగారూ! ఆ మేనేజర్ చేసింది అన్యాయం! నాలుగు రోజులు లీవ్ లెటర్ రాయకుండా ఆఫీస్‌కి రాకపోతే ఇంక్రిమెంట్ కట్ చేస్తాడా!" ఆవేశంగా అంటున్నాడు ఓ కళ్ళజోడు వాడు.

"అన్యాయమే! కానీ, ఏమీ చేయలేం- రూల్సున్నాయి చూశావ్- అవంతే! చూసీ చూడనట్టు పోవాల్సిందేగానీ, ఇలా న్యాయమూ ధర్మమూ అంటూ పాయింట్లు లాక్కుంటూ ఉంటే మనమేమీ చేయలేమోయ్!" అంటున్నాడు బట్టతలవాడు.

"పోనీ ఆఫీసర్‌కే చెప్పకపోయావా- అసలు విషయం?" మూడోవాడన్నాడు.

అంతలో కాఫీ వచ్చింది. సిగరెట్ పారేసి టీ తాగసాగాను.

కళ్ళజోడు వాడికి అన్యాయం జరిగింది. ఆ విషయంలో సానుభూతి కోసం హోటల్లో మీటింగ్ పెట్టారు. వాడి ఫ్రెండ్స్ టీనీళ్ళకోసం- ఈ బట్టతలవాడైనా, ఆ మూడోవాడైనా- ఏదో చెబుతున్నారేగానీ, ఆ కళ్ళజోడువాడి మీద నిజమైన సానుభూతిగానీ, జాలిగానీ, లేవని నాకర్థమయిపోయింది! ఎప్పటినుంచలా కూర్చున్నారో తెలియదుగానీ వాళ్ళ వ్యవహారం చూస్తుంటే ఇంకో గంటయినా లేచేలాలేరు.

టేబుల్‌మీద సాసర్లో సమోసాలు, బిస్కట్లు- ఖాళీ కప్పులసాక్షిగా... అక్కడ ఒక గొప్ప హిపోక్రసీ తాండవిస్తోందనీ అర్థమైంది. క్షణం కూడా అక్కడ కూర్చోలేక హఠాత్తుగా కాఫీ తాగేసి బయటికి వచ్చేశాను.

పాన్ షాప్ దగ్గర సిగరెట్ కోసం ఆగితే, "నమస్తే సాబ్!" వినయంగా అన్నాడు పాన్‌షాప్ వాడు.

"నమస్తే" డబ్బులిస్తూ అన్నాను.

నాకు తెలుసు. . . వాడి వినయానికి కారణం! ఆ షాపు ఎదురుగానే, మరో పాన్ షాప్ ఉంది. మొదట్లో నేను అక్కడే సిగరెట్లు కొంటూండే వాడిని. కానీ ఓరోజు సిగరెట్ పాకెట్ అప్పడిగితే ఇవ్వనన్నాడు. అప్పటినుండి వీడిదగ్గర మొదలెట్టాను. వీడు వినయం చూపకపోతే తిరిగి ఆ ఎదురుషాప్ వాడి దగ్గరకు వెళ్ళిపోతానని వాడి భయం. అంతేగాని నామీద గౌరవం కాదు.

కానీ, ఏమాటకామాటే చెప్పుకోవాలి. పాపం- రెండు సిగరెట్ పాకెట్లయినా అప్పిచ్చేస్తాడు. అందుకే వీడి వినయాన్ని గౌరవంగా స్వీకరిస్తుంటాను!

సిగరెట్ వెలిగించుకొని నడవసాగాను. నాముందో అమ్మాయి, అబ్బాయి నడుస్తూ వెళుతున్నారు. బహుశ, మొగుడూ పెళ్ళాలే అయ్యుండొచ్చు. కొన్నిసార్లు చేతులు పట్టుకు ని నడుస్తున్నారు. . . కొద్దిసేపు భుజాలు రాసుకుంటూ నడుస్తున్నారు.

అతడేదో జోకుతున్నట్టున్నాడు- ఈవిడ వాడి భుజం మీద తలాన్చి, మీనాలాగా నవ్వుతోంది. జనం వారివైపు చూస్తూ వెళుతున్నారు.

నిజంగా ఇంట్లోకూడా ఇంత ఆత్మీయంగా ఉంటారా వీళ్ళు? చస్తే ఉండరుగాక ఉండరు!

ఇంట్లో కురుక్షేత్రం!

బయట ప్రేమసామ్రాజ్యానికి ప్రతినిధులు!

ఎందుకీ నటన? ఎందుకీ వంచన? ఎవరిని మోసం చేస్తున్నారు వీళ్ళు??

ఇంట్లో కూడా ఇంతసరదాగా ఉంటే- బయట ఈ ఓవర్ యాక్షన్‌లు ఉండవు. నా కడుపు రగిలిపోతోంది. ప్రపంచమంతా ఈ హిపోక్రసీ ముసుగులో తనని తను వంచించుకున్నట్టు అనిపిస్తోంది.

పక్కనే ఉన్న పార్కులోకి వెళుతున్నారు వాళ్ళు. పార్కులో వీళ్ళు డ్యూయెట్ వినిపించరు గానీ, ఆ డ్యూయెట్‌కి హీరో హీరోయిన్ల లెవల్లో వీళ్ళ స్టెప్పులు మాత్రం గ్యారంటీ !

ఇంటి కెళ్ళాను-

"మమ్మీ. . . డాడీ వచ్చారు!" ఆనందంగా అరిచాడు బాబిగాడు.




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్